క్లుప్తంగా

యాదవ సంఘ కార్యవర్గం



దత్తాత్రిని సన్మానిస్తున్న సభ్యులు

కుభీర్: మండల కేంద్రంలో మంగళవారం కుభీర్ గ్రామ యాదవ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుభీర్ గ్రామాధ్యక్షుడిగా ఉప్పు దత్తాత్రి, కార్యవర్గ సభ్యులుగా అల్కె ఎల్లప్ప, క్యాతం బాలాజీ, సంగం రాజన్న, నార సుధాకర్, కురునపు బాబన్న, బంక మధు, తానూర్ అంజు, శివుని పోతన్న, కందూర్ సాయినాథ్, నరేశ్, మ్యాకల రాజు, నార దిగంబర్, బార్ద గణేశ్, బొట్టి సుదర్శన్, మ్యాకల నర్సప్పను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువా, పూలమాలలతో సన్మానించారు.

పంటల వివరాలు నమోదు

నర్సాపూర్(జి): మండలంలోని చాక్‌పల్లి శివారులో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఏఈఓ రమ్య మంగళవారం క్షేత్రస్థాయికి వెళ్లి సర్వేనంబర్ల వారిగా నమోదు చేశారు. అనంతరం పంటలు పరిశీలించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ గోపిడి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుప్టిలో డీపీవో తనిఖీ

కుభీర్: మండలంలోని కుప్టి గ్రామ పంచాయతీని మంగళవారం డీపీవో శ్రీలత తనిఖీ చేశారు. వారు పల్లె ప్రకృతి వనం సందర్శించి పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పారిశుధ్యంపై దృష్టి సారించడంతోపాటు పన్నులు వసూలు చేయాలని సిబ్బందికి సూచించారు. సర్పంచ్ గంగాబాయి, కార్యదర్శి నరేశ్ ఉన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన నేతలు



ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కాంగ్రెస్ నాయకులు

కడెం: జగిత్యాల జిల్లా బోర్నపల్లిలో మంగళవారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని మండలంలోని కాంగ్రెస్ నాయకులు, బెల్లాల్ గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిశారు. కడెం, జగిత్యాల, వయా బెల్లాల్, బోర్నపల్లి, రాయికల్ మీదుగా బస్సును పునఃప్రారంభించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ కడెం, జగిత్యాల రూట్లలో రెండు బస్సులను ప్రారంభించాలని జగిత్యాల డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, గొళ్ల వెంకటేశ్, రమేశ్, భూషణం ఉన్నారు.

తొలిమెట్టు, ఉన్నతి పరిశీలన

ఖానాపూర్: మండలంలోని బీర్నంది, ఎర్వచింతల్ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం ఎఫ్‌ఎల్‌ఎన్, సీపీడీ బృందం సందర్శించింది. పాఠశాలల్లో అమలు చేస్తున్న తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాల అమలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బృందం సభ్యుడు, మండల నోడల్ అధికారి ప్రేంసాగర్, సీఆర్పీ నౌమాని, ఉపాధ్యాయులు రమేశ్, జీఎల్‌వీ ప్రసాద్, సురేశ్ ఉన్నారు.

నేరాలు జరగకుండా చర్యలు

కుంటాల: గ్రామాల్లో నేరాలు జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై హన్మండ్లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లింబా(కె) గ్రామంలో చట్టాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. అపరిచితులకు బ్యాంకు వివరాలు, ఫోన్‌కు వచ్చే ఓటీపీలు చెప్పవద్దని సూచించారు. సర్పంచ్ మోరె ఆనంద్‌రావు పటేల్, ఎంపీటీసీ సునంద గిరీశ్ కుమార్, ఏఎస్సై దేవ్‌రావు పాల్గొన్నారు.

అడిగితే ఉపాధి కల్పించాలి

లక్ష్మణచాంద: అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2024–25లో గ్రామంలో చేపట్టే ఉపాధి పనుల వివరాలను తెలుసుకున్నారు. సర్పంచ్ ముత్యం రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఏపీవో ప్రమీల, టీఏ దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

'గిన్నిస్ రికార్డు గర్వకారణం'



కళాకారులతో ఎమ్మెల్యే రామారావుపటేల్

భైంసాటౌన్: భైంసాకు చెందిన చిన్నారి కళాకారులు గిన్నిస్ రికార్డు నాట్య ప్రదర్శనలో పాల్గొనడం గర్వకారణమని ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఇటీవల హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో కూచిపూడి మహా బృందం నాట్య ప్రదర్శన నిర్వహించగా పట్టణానికి చెందిన పలువురు కళాకారులు పాల్గొన్నారు. నాట్య ప్రదర్శనకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కగా, మంగళవారం భైంసాలో ఎమ్మెల్యే చిన్నారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. సాప్లి రమేశ్, గంగాధర్‌గౌడ్, తదితరులున్నారు.

'ప్రజాపాలన'కు అనూహ్య స్పందన

- దరఖాస్తు చేసుకునేందుకు తరలివస్తున్న జనం
- ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు, పాలకులు



భైంసారూరల్: హంపోలిలో దరఖాస్తు స్వీకరిస్తున్న ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్



ఖానాపూర్: రాజురాలో దరఖాస్తు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



సారంగపూర్: జామ్‌లో దరఖాస్తులు పరిశీలిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి



నర్సాపూర్(జి): దరఖాస్తు స్వీకరణలో డీఆర్వో



లోకేశ్వరం: సాథ్‌గాంలో దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారి సోలమాన్‌రాజ్

భైంసారూరల్: గ్రామాల్లో దశలవారీగా ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావుపటేల్ అన్నారు. మంగళవారం మండలంలోని హంపోలి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. సర్పంచ్ ప్రసాద్, మిర్జాపూర్ ఎంపీటీసీ రజాక్, నాయకులు శ్రీనివాస్, భీంరావు, పండిత్‌రావు, డీఎల్‌పీఓ శివకృష్ణ, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి, ఆర్‌ఐ కృష్ణాగౌడ్ తదితరులున్నారు.

ఖానాపూర్: మండలంలో నాలుగోరోజు పట్టణంతోపాటు పలు గ్రామాల్లో 1,576 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. పట్టణంలోని ఏడో వార్డులో ఐదు గ్యారంటీలకు 493 దరఖాస్తులు, మరో 56 ఇతర దరఖాస్తులు, ఎనిమిదో వార్డులో 327 ఐదు గ్యారంటీలకు దరఖాస్తులతోపాటు 255 ఇతర దరఖాస్తులు వచ్చాయని కమిషనర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో 107 దరఖాస్తులతో కలిపి మొత్తం 1238 వచ్చాయని పేర్కొన్నారు. రాజురాలో 174, సేవానాయక్‌తండాలో 61, చందునాయక్ తండాలో 55, బావాపూర్(కే)లో 48 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ పరిమిల్ బౌమిక్, ఎంపీడీవో మల్లేశం తెలిపారు.

ఖానాపూర్: మండలంలోని రాజురా, చందు నాయక్ తండాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలను నిర్మల్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ పరిశీలించారు. దరఖాస్తుల వివరాలను అధికారులను తెలుసుకున్నారు. గ్రామసభ ముగిసినా వచ్చే దరఖాస్తులను స్వీకరించాలని సిబ్బందిని ఆదేశించారు. వారి వెంట ఎంపీడీవో మల్లేశ్, సర్పంచ్ లావణ్య, రవి, నిమ్యానాయక్, సతీశ్ తదితరులు ఉన్నారు.

కడెం: మండలంలోని నర్సాపూర్ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డీవో రత్నకల్యాణి పరిశీలించారు. ధర్మాజీపేట్‌లో డీఆర్డీవో విజయలక్ష్మీ, కొండుకూర్‌లో తహసీల్దార్ రాజేశ్వరి పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీవో ఉపేందర్, ఆర్‌ఐ లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సతీశ్‌రెడ్డి ఉన్నారు. కొండుకూర్‌లో నిర్వహించిన ప్రజాపాలనకు వచ్చేందుకు పాతకొండుకూర్ గ్రామస్తుల కోసం సర్పంచ్ గొళ్ల వేణుగోపాల్ ఆటోలు ఏర్పాటు చేసి భోజన సౌకర్యం కల్పించారు.

ముధోల్: మండలంలోని ఎడ్‌బిడ్, ఎడ్‌బిడ్‌తండా గ్రామాల్లో ప్రజాపాలనలో దరఖాస్తులను స్వీకరించారు. ప్రత్యేకాధికారి సుదర్శన్ అధికారులకు పలు సూచనలు అందజేశారు. వారి వెంట ఎంపీడీవో సురేశ్‌బాబు తదితరులున్నారు.

అర్హులందరికీ గ్యారంటీలు అందించాలి

సారంగపూర్: అర్హులందరికీ ఐదు గ్యారంటీలను అందించే వరకు ప్రభుత్వంతో పోరాడుతామని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని జామ్ గ్రామంలో ప్రజాపాలనలో దరఖాస్తుల స్వీకరణను పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, రాంనాథ్, సర్పంచ్ మురళీకృష్ణ, ఉపసర్పంచ్ విలాస్, రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

మామడ: మండలంలోని పొన్కల్, కొరిటికల్, పరిమండల్ గ్రామాల్లో ప్రజాపాలనలో భాగంగా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దరఖాస్తులు స్వీకరించారు. పొన్కల్ మండలం ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయించాలని పొన్కల్‌లో మండల సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఎంపీడీవో రమేశ్, తహసీల్దార్ సర్వరాజ్ నవాజ్, మాజీ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డి, సర్పంచులు భూమేశ్వర్, భోజవ్వ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: ప్రజాపాలనలో భాగంగా మండలంలోని ఓలా, లింబా(కె), లింబా(బి), సూర్యాపూర్ గ్రామాల్లో ప్రజల నుంచి ఆరు గ్యారంటీలకు దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీపీ అప్క గజ్జారాం యాదవ్, గంగామణి బుచ్చన్న, ప్రత్యేకాధికారి మసార్‌రావు, తహసీల్దార్ అహ్మద్‌ఖాన్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతోంది. కనకాపూర్‌లో అభయహస్తం కోసం 446, రేషన్‌కార్డు కోసం 172, బోరిగాంలో అభయహస్తం కోసం 366, రేషన్‌కార్డు కోసం 56, వడ్యాల్‌లో అభయహస్తం కోసం 903, రేషన్‌కార్డు కోసం 230 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శేఖర్ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌రావు, తహసీల్దార్ శ్రీలత, ఎంపీవో నసీరుద్దీన్, జెడ్పీటీసీ రాజేశ్వర్, ఏఈ మహేశ్, ఏవో ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని తిమ్మాపూర్(జి)లో ప్రజల నుంచి ఐదు గ్యారంటీలకు మంగళవారం దరఖాస్తులు స్వీకరించారు. ప్రత్యేకాధికారి, డీఆర్వో లోకేశ్, సర్పంచ్ అమ్మాయి, ఎంపీడీఓ అల్లాడి వనజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీదేవి, టీఏ రవీందర్, కార్యదర్శి సాయికిరణ్ పాల్గొన్నారు.

భైంసాటౌన్: సంక్షేమ పథకాల కోసం ఐదు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. మంగళవారం పట్టణంలోని 24, 25, 26వ వార్డుల్లో కోర్బగల్లి మున్నూరుకాపు సంఘ భవనంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు.

లోకేశ్వరం: మండలంలోని నగర్, సాథ్‌గాం, లోకేశ్వరం గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్ , మండల ప్రత్యేకాధికారి రమేశ్, ఎంపీపీ నారాయణ్‌రెడ్డి, తహసీల్దార్ మోతీరాం, ఎస్సై సాయికుమార్ ఉన్నారు.

దేవతామూర్తుల ఊరేగింపు

కుంటాల: మండలంలోని ఓలాలో శ్రీ వీరాంజనేయ, శివ, గణేశ, పార్వతి, నందిసహిత, ఇప్పల ఎల్లమ్మ, రేణుకఎల్లమ్మ, పరశురాం, పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహించనున్నారు. మంగళవారం దేవతామూర్తులను మహిళలు మంగళహారతులతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పలువురు హనుమాన్ దీక్షలు స్వీకరించారు.

వైభవంగా సుదర్శన యాగం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి దేవరకోట దేవస్థానంలో మంగళవారం సుదర్శన యాగం నిర్వహించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భీమవరం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర జీయర్ యజ్ఞాచార్యుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ యాగం, స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, తిరుప్పావై ప్రవచనాలు వినిపించారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ దంపతులు పూజలు చేశారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు రాజేందర్, ముప్పిడి రవి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మామడ: ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా మండలంలోని పొన్కల్ శ్రీలక్ష్మీవేంకటేశ్వర ఆలయంలో మంగళవారం 17వ రోజు తిరుప్పావై కార్యక్రమం నిర్వహించారు. తిరుప్పావై విశిష్టతను వేదపండితుడు విజయ్‌స్వామి వివరించారు. భక్తులు ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

రాములోరి అక్షింతలు పంపిణీ



సోన్: న్యూవెల్మల్‌లో పంపిణీ చేస్తున్న భక్తులు

సోన్/ముధోల్/కుంటాల: మండలంలోని న్యూవెల్మల్‌లో మంగళవారం సర్పంచ్ అంకం గంగామణి ఆధ్వర్యంలో అయోధ్య రాములోరి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. సాగర్, గంగాధర్, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, రమాదేవి పాల్గొన్నారు. ముధోల్ మండలంలోని చించోలి, తరోడాలో అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. కుంటాల మండలంలోని వెంకూర్‌లో రామయ్య అక్షింతలు పంపిణీ చేశారు. నిర్వహించిన శోభాయాత్రలో ట్రస్ట్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఒలింపియాడ్ టాపర్లకు సన్మానం



విద్యార్థులతో కేక్ కట్ చేస్తున్న నరేందర్ రెడ్డి

నిర్మల్‌టౌన్: విద్యార్థులకు విద్యతోపాటు వినోదం అందినప్పుడే వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సులువుగా చేరుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆదర్శనగర్‌లోని అల్ఫోర్స్ స్కూల్ ప్రాంగణంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలు, ఇటీవల చేపట్టిన అల్ఫోర్స్ మాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్ టాపర్లకు అభినందన సభ నిర్వహించారు.

జిల్లాలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అలినానాజ్, సయ్యద్ మిస్బా ఫాతిమా(8వ), కె.నాగచైతన్య, ముజఫర్ అహ్మద్‌ఖాన్(10వ)లకు నరేందర్‌రెడ్డి చేతుల మీదుగా శాలువాలతో సన్మానం, జ్ఞాపికలు, నగదు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బౌద్ధమహాసభ మండల కమిటీ

తానూరు: మండల కేంద్రంలోని బుద్ధవిహార్‌లో మంగళవారం భారతీయ బౌద్ధ మహాసభ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సూర్యకాంత్ పవార్, ఉపాధ్యక్షుడిగా భీంరావ్‌పవార్, కార్యదర్శిగా నాగోరావ్ లోకండే, సభ్యులుగా ప్రకాశ్, గంగాధర్, మాధవ్, గౌతమ్, జవారే గౌతమ్, పవార్ రమేశ్, సాయినాథ్ బద్రే, రాంచందర్, దిలీప్, నగేష్, యశ్వంత్, విలాస్, జైభీమ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అన్ని గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తామని నూతన మండలాధ్యక్షుడు పేర్కొన్నారు. బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌బాబు తదితరులున్నారు.

నూతన కార్యవర్గం

కుంటాల: మండలంలోని అంబకంటి గ్రామ మున్నూరుకాపు సంఘ నూతన కార్యవర్గాన్ని సర్పంచ్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా తుల గంగాసాగర్, ఉపాధ్యక్షుడిగా గోపు శివ, కోశాధికారిగా రాజ్‌కుమార్, కార్యదర్శిగా కారణం గజ్జారాం, సంయుక్త కా ర్యదర్శిగా ముగ్గి గజ్జారాం, సట్ల గజ్జారాం, సభ్యులు ఎన్నికయ్యారు.

పాఠశాల పరిశీలన

కుంటాల: సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని జెడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న అన్నారు. మంగళవారం మండలంలోని లింబా(కె)లో జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. మన ఊరు–మన బడిలో చేపట్టిన పనులు పరిశీలించారు. ప్రత్యేకాధికారి మసార్‌రావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, సర్పంచ్ ఆనందరావు పటేల్, ఎంపీటీసీ సునంద గిరీశ్‌కుమార్, హెచ్‌ఎం నర్సయ్య, గజ్జారాం తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్

- బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి



మాట్లాడుతున్న మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: బీఆర్ఎస్ ప్రభుత్వం బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మంగళవారం మాట్లాడారు. అధికారంలోకి వచ్చి నెల రోజులు కావొస్తున్నా గ్యారంటీలు అమలు చేయడం లేదని తెలిపారు. అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. ఇప్పుడు హామీ నెరవేర్చలేదని తెలిపారు. రైతుబంధు ఇప్పటికీ జమ కాలేదని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే ఫార్మాసిటీ రద్దు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని ద్వంద్వ వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమావేశంలో ముత్యంరెడ్డి, సాదం అరవింద్, గంగన్న, జమాల్, అల్లం భాస్కర్, గంగారెడ్డి, వీరేశ్, నరేశ్, నారాయణ్‌గౌడ్ పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతా కోసం బారులు



యూనియన్ బ్యాంక్ వద్ద బారులు తీరిన దరఖాస్తుదారులు

భైంసాటౌన్: ప్రభుత్వం ఐదు గ్యారంటీల అమలుకు ప్రజాపాలన పేరిట దరఖాస్తులు స్వీకరిస్తుంది. మహాలక్ష్మిలో భాగంగా నెలకు రూ.2,500 కోసం మహిళలు, చేయూతలో భాగంగా దివ్యాంగులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, టేకేదారులు, ఫైలేరియా, ఎయిడ్స్, డయాలిసిస్ బాధితులు, వితంతువులు, ఒంటరి మహిళలు నెలకు రూ.4 వేల కోసం దరఖాస్తులు చేసుకుంటున్నారు. దీంతో పథకాల లబ్ధికి బ్యాంకు ఖాతా లేనివారు ఖాతా తెరిచేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. భైంసాలోని యూనియన్ బ్యాంక్ వద్ద ఉదయం 8 గంటల నుంచే బారులు తీరి కనిపించారు. రోజుకు 30 మందికి మాత్రమే టోకెన్లు ఇస్తున్నారని దరఖాస్తుదారులు చెబుతున్నారు.

కలగానే మినీ స్టేడియం

- ముధోల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్థలం కేటాయింపు
- నిర్మాణానికి మంజూరు కాని నిధులు
- ఏళ్లుగా ఇబ్బంది పడుతున్న క్రీడాకారులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



ముధోల్ జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో క్రికెట్ ఆడుతున్న యువకులు

ముధోల్: ఆటలతో దేహదారుఢ్యం పెంపొందడంతోపాటు మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని.. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలను తమ జీవితంలో భాగం చేసుకోవాలని తరచుగా పలువురు వక్తలు వివిధ సందర్భాల్లో విద్యార్థులకు సూచిస్తుంటారు. కానీ ప్రతిభ ఉన్నా.. ముధోల్‌లో మినీస్టేడియం లేక క్రీడాకారులు వెలుగులోకి రావడం లేదు. మైదానం ఉంటే సాధన చేసేందుకు వీలుండేదని.. వెంటనే అధికారులు, పాలకులు స్పందించి ముధోల్‌లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని మండలంలోని ఆయా గ్రామాల క్రీడాకారులు వేడుకుంటున్నారు.

స్టేడియం కోసం పాఠశాలలో స్థలం ఎంపిక..

క్రీడాకారుల నైపుణ్యాలను వెలికి తీసేందుకు గతంలో ఉమ్మడి జిల్లాలోని కొన్ని మండలాల్లో మినీస్టేడియాలను నిర్మించారు. అందులో భాగంగా ముధోల్‌లో మినిస్టేడియం నిర్మించాలని సంకల్పించారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న స్థలాన్ని మినీ స్టేడియం ఏర్పాటుకు కేటాయించారు. కానీ తర్వాత నిధులు మంజూరు చేయకపోవడంతో స్టేడియం ఏర్పాటు చేయలేదు.

క్రీడాకారులకు తప్పని ఇబ్బందులు

ముధోల్‌లో మినీ స్టేడియం లేకపోవడంతో క్రీడాకారులకు ఇబ్బందులు తప్పడం లేదు. విశాలమైన ఆటస్థలాలు ఉన్నా.. నిధులు మంజూరు కాక స్టేడియం ఏర్పాటు చేయలేదు. దీంతో దీంతో చేసేదేం లేక ముధోల్‌లోని పాఠశాల మైదానం, జూనియర్ కళాశాల మైదానం, పాతగోదాం, ప్లాట్‌లలో ఆటలు ఆడుతున్నారు. గతంలో పాఠశాల మైదానంలో జిల్లా, రాష్ట్ర స్థాయి, అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు, ప్రైవేటు ఆర్గనైజేషన్ వారు నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీతో పాటు వివిధ ఆటల పోటీలు ఈ మైదానంలోనే చేపడుతున్నారు.

క్రీడలశాఖ మంత్రికి విన్నవించినా..

ముధోల్‌లో మినిస్టేడియం ఏర్పాటైతే బాసర, తానూరూ, లోకేశ్వరం మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటుంది. దీంతో స్టేడియం నిర్మించాలని 10 ఏళ్లుగా పాలకులు, అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మండల నాయకులు అరిఫోద్దీన్, జైభీమ్ తదితరులు అప్పటి క్రీడా శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు మినిస్టేడియం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. అప్పట్లో మంత్రి సానుకూలంగా స్పందించినా.. స్టేడియం ఏర్పాటు చేయలేదు. సీఎం కప్ పోటీల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ముధోల్ మిని స్టేడియం మంజూరుకు మార్గం సుగమం అయిందని పేర్కొన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

కొత్త ప్రభుత్వమైనా దృష్టి సారించాలి..

ముధోల్‌లో మినీ స్టేడియం నిర్మిస్తే మారుమూల ప్రాంతాల క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, అథ్లెటిక్స్ పోటీల్లో రాణించే అవకాశం ఉంటుంది. శిక్షకులను నియమించి వారి ప్రతిభను సానబెడితే జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో అద్భుతాలు సృష్టిస్తారు. నూతన ప్రభుత్వంలోనైనా ముధోల్‌లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఈ విషయమై జిల్లా యువజన క్రీడల అధికారి ఎం.ఏ. నజియాఖాన్ మాట్లాడుతూ ముధోల్‌లో స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదని పేర్కొన్నారు.

ప్రాక్టీస్‌కు ఇబ్బంది అవుతుంది



అందరం క్రికెట్, కబడ్డీ, ఖోఖో పోటీలకు సన్నద్ధమవుతుంటాం. కా నీ ప్రాక్టీసు చేసుకునేందుకు స్టేడియం లేక ఉన్నత పాఠశాల, కాలేజీలోని మైదా నా ల్లో ఆడుతున్నాం. అక్కడా సౌకర్యాలు లేక ప్రా క్టీసుకు ఇబ్బంది అవుతుంది. స్టేడియం నిర్మిస్తే మండలంతోపాటు చుట్టూ పక్కల ప్రాంతాల వారికి మేలు జరుగుతుంది. – శివరాజ్, ముధోల్

స్టేడియం ఏర్పాటు చేయాలి



ముధోల్‌లో క్రీడాకారులకు సరైన మైదానం లేదు. ఉన్నత పాఠశాలలో, కళాశాలలో సరిగ్గా వసతులు లేవు. భైంసా మాదిరి ముధోల్‌లో స్టేడియం నిర్మిస్తే ప్రతిభ కల్గిన క్రీడాకారులు వెలుగులోకి వస్తారు. కొత్త ప్రభుత్వం స్టేడియం ఏర్పాటు చేయాలి.

– శ్రీకాంత్, కబడ్డీ కోచ్, ముధోల్

ఖానాపూర్ ఎమ్మెల్యేను కలిసిన కౌన్సిలర్లు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం ఇస్తున్న కౌన్సిలర్లు

ఖానాపూర్: హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును ఖానాపూర్ మున్సిపాలిటీలోని పలు పార్టీల కౌన్సిలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తాను రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం, కౌన్సిలర్లు, నాయకులు కిశోర్‌నాయక్, తొంటి శ్రీనివాస్, అమానుల్లాఖాన్, కావలి సంతోశ్, షబ్బీర్‌పాషా, పరిమి సురేశ్, శంకర్, రవి తదితరులు ఉన్నారు.

గ్రామస్తుల నిలదీత

పెంబి: నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించిందని మండలంలోని తాటిగూడలో మంగళవారం గ్రామస్తులు కాంట్రాక్టర్‌ను నిలదీశారు. పంచాయతీ భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని గ్రామస్తులు కోరారు. లోపం ఉంటే సరి చేస్తానని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు.